KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 182 | మంగళవారం 03 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## యువ వికాసానికి అమరుల పేర్లు పెట్టాలి.. MLC కవిత డిమాండ్


2 లో

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం యువ వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించాలని తలపెట్టి రద్దు చేసుకుందని.. తెలంగాణతో సంబంధం లేని రాజీవ్‌గాంధీ పేరుతో కాకుండా తెలంగాణ ఉద్యమకారుల పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాల, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కెరటాలు కవి సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు.




## నిర్వీర్యమైన వ్యవస్థలను

2 లో

# చక్కదిద్దుతున్నాం

- 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ
- హైదరాబాద్‌ను ప్రపంచ నగరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్
- భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ పోటీలు – తెలంగాణలో గ్లోబల్ ఫోకస్ పెరుగుతోందని సీఎం విశ్లేషణ
- ఆధిపత్యాన్ని ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు
- ప్రజల కలల సాకారమే మా ఎజెండా
- పటిష్టంగా సంక్షేమ పథకాల అమలు
- తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో పారదర్శకమైన పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న ఆంకాక్షను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జపాన్ కితాక్యూషూ మేయర్ కజుహిసా టక్యూచీ రాష్ట్ర అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీఎం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణను అభివృద్ధి పథంవైపు నడిపించడంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న చర్యలు అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు. "దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఆ దిశగానే తెలంగాణ రైజింగ్ 2047 భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. వచ్చే పదేళ్లలో 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం.

రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాం. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది

## ధరణి, భూ భారతికి నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా: మంత్రి పొంగులేటి

- నేటి నుంచి భూభారతి ద్వారా ప్రజలకు నేరుగా సేవలు: మంత్రి ప్రకటన
- ఆగస్టు 15లోగా భూ సమస్యలు పరిష్కారానికి హామీ
- ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రతి సోమవారం విడుదల అవుతుంది: మంత్రి స్పష్టం
- రాజీవ్ యువ వికాసంలో అనర్హులకు లబ్ది లేదని చర్యలు: మంత్రి వివరణ


2 లో

ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు.

## వాస్తవాలు ప్రశ్నిస్తే.. విమర్శల వేడి ఎందుకు..?

- దేశ భద్రతపై ప్రశ్నలు ఎత్తిన జగ్గారెడ్డి- బీజేపీ నేతల విమర్శలపై మండిపాటు
- రాహుల్ గాంధీపై అనవసర విమర్శలు దుర్మార్గం
- యుద్ధం ఆగిపోయిందని మోదీ చెప్పాల్సింది ట్రంప్ ఎందుకు చెప్పాలి?
- కేంద్ర వైఫల్యాలను బయటపెట్టడమే కాంగ్రెస్ బాధ్యత: జగ్గారెడ్డి స్పష్టం


2 లో

## ఆ రెండు దోపిడీ, అవినీతి కుటుంబ పార్టీలు..

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్–కాంగ్రెసే అవినీతి కుటుంబ పార్టీలు
- తెలంగాణ రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది
- బంగారు తెలంగాణ సాధించలేకపోయారు, కానీ కేసీఆర్ కుటుంబం బంగారమైంది
- తెలంగాణ పునర్నిర్మాణానికి బీజేపీయే ప్రత్యామ్నాయమని హామీ
- బీఆర్ఎస్‌ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడిపారు: కేంద్ర మంత్రి ఆరోపణ


2 లో

## రాజీనామాకు రెడీ

### -మాజీ మంత్రి హరీష్ రావు

- ఆధారం చూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు రెడీ
- బనకచర్ల ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టుకు వెళతాం
- మిస్ వరల్డ్ కంటెస్టెంట్ కేసులో సీసీ టీవీ ఫుటేజ్ విడుదల చేయాలి
- ప్రాజెక్టులు నాలుగు కాంట్రాక్టర్లకే? – రేవంత్‌పై హరీశ్‌రావు తీవ్రమైన ఆరోపణలు


2 లో

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని లంచం అడిగేవారిని పట్టిస్తే రూ.25 వేల బహుమానం



2 లో

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు వరంగా మారింది. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతోంది. ఇప్పటికే పలు జిల్లాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టారు. అయితే ఇదే అదునుగా భావించిన కొందరు కేటుగాళ్లు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు కాజేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని లంచం అడిగేవారిని తనకు పట్టిస్తే పార్టీ నుంచి రూ.25వేలు బహుమానంగా ఇప్పిస్తానని తెలిపారు.


## చంద్రబాబు.. ఇదేనా నీ 40 ఏళ్ళ అనుభవం... కాగ్ డేటాతో కూటమి సర్కార్ పై జగన్ ట్వీట్..


2 లో

ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ వేదికగా కీలక ట్వీట్ చేశారు వైసీపీ అధినేత జగన్.. ఇదేనా మీరు చెప్పుకునే దశాబ్దాల అనుభవం అంటూ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు జగన్. వైసీపీ హయాంలో చేసిన అప్పులో సుమారు 44 శాతం ఏడాదిలోనే చేశారంటూ మండిపడ్డారు జగన్. సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విసమరించారని అన్నారు.దశాబ్దాల అనుభవం ఉందని, పాలనపై మీకు లోతైన అవగాహన ఉందని చెప్పుకునే మీరు రాష్ట్రానికి చేసిందేంటని ప్రశ్నించారు జగన్.ఈ ఒక సంవత్సరం కాలంలో, మీ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి చేసిందేమీ లేదని అన్నారు.. CAG & MOSPI విడుదల చేసిన గణాంకాలు మీ ప్రభుత్వ అసమర్థను ఆర్థిక దుర్వినియోగం గురించి దిగ్భ్రాంతికరమైన వాస్తవాలను వెల్లడిస్తున్నాయని అన్నారు జగన్.

## నేటి మాట

మేము శాంతి మరియు శాంతియుత అబివృద్ధిని నమ్ముతాము, మాకే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ.



- లాల్ బహదూర్ శాస్త్రి

## తెలంగాణపై ప్రేమ తగ్గదు.. కేటీఆర్

- ఎన్నికల వేళ చేరికలు, విడిపోయే వ్యూహాలు సహజం
- తెలంగాణ గాలివాటంగా కాదు.. అమరవీరుల త్యాగఫలమైంది
- త్వరలో తెలంగాణ బిడ్డ మళ్లీ మా చేతికి వస్తుంది
- బోధించు–సమీకరించు–పోరాడు నినాదమే కేసీఆర్ ఊపిరి: అమెరికాలో కేటీఆర్ ప్రసంగం"


2 లో

తెలంగాణపై తమకున్న ప్రేమ ఎప్పటికీ తగ్గదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల సమయంలో కూడికలు, తీసివేతలు కామన్ అని చెప్పారు. తమ పదేండ్ల పాలన ఉద్యమ స్ఫూర్తితోనే కొనసాగిందని అన్నారు. అమెరికాలోని డల్లాస్ లో ఫ్రిస్కోలోని డా. పెప్పర్ ఎరీనాలో బీఆర్ఎస్ రజతోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరియసీ అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణా మట్టివాసనను అమెరికాకు మోసుకొచ్చిన ప్రవాసులు తమ శ్రమను, సమయాన్ని అభివృద్ధికి వినియోగించడం ఆనందించాల్సిన విషయమన్నారు.

## బీజేపీ వదిలిన బాణం కవిత : మధుయాష్కీ

- జాగృతి అవినీతి సంస్థ.. కవిత లేడీ మాఫియా డాన్
- కేసీఆర్ జాతిపిత కాదు, తెలంగాణ పిశాచి
- బ్యూటీ పార్లర్ నుంచి బంజారా హిల్స్ కోట్లు ఎలా వచ్చాయి?
- బీఆర్ఎస్ అంటే బందిపోటు దొంగల పార్టీ -స్కాంలపై విచారణ జరపాలి: మధుయాష్కీ డిమాండ్"


2 లో

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం

మొదటి పేజీ తరువాయి

వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపే ఉంది.

ఇది నల్లేరుపై నడక కాదని తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం. ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకు వెళుతున్నాం" అని సీఎం చెప్పారు. ప్రజా ప్రభుత్వ లక్ష్య సాధన కోసం ప్రధానంగా మహిళలు, రైతు సంక్షేమం, యువత, విద్య, వైద్య రంగాల్లో ఇప్పటివరకు సాధించిన ప్రగతిని వివరిస్తూ భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరించారు.

సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి సామాజిక తెలంగాణ నిర్మాణానికి తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను, హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి మూసీ పునరుజ్జీవం పథకం, భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మెట్రో రైలు విస్తరణ ప్రణాళికలు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలను తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధి, నిర్దేశిత లక్ష్యాలు సాధ్యమవుతాయని, ఆ లక్ష్యంతోనే పోలీసు యంత్రాంగాన్ని పటిష్టపరచడం, మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి చర్యల కారణంగా దేశంలోనే తెలంగాణ పోలీసు అగ్రస్థానంలో నిలవడానికి కారణమైన వివరాలను సీఎం సవివరంగా తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వేదికగా మార్చుతూ, ప్రపంచవ్యాప్తంగా వందకుపైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు హాజరైన భారత్ సమ్మిట్ నిర్వహణ, తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో మన సంస్కృతి, చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటాలన్న లక్ష్యంతో 72 వ మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ వంటి అంశాలను చెప్పారు.

దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్రానికి మద్దతుగా తెలంగాణ నిలిచింది. పహల్గామ్ దాడుల ఘటనలో భారత సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మద్దతుగా నిలిచిన అంశాన్ని సీఎం ప్రస్తావించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మంది ప్రముఖులకు ఈ సందర్భంగా సీఎం పురస్కారాలను అందించారు. అలాగే, వివిధ కేటగిరీల్లో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు గ్యాలంటరీ అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , డీజీపీ జితేందర్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధరణి, భూ భారతికి నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్‌లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# వాస్తవాలు ప్రశ్నిస్తే.. విమర్శల వేడి ఎందుకు..?

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియతను పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. దేశంలో ఇటువంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు.

కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం," అంటూ హెచ్చరించారు. "తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదు," అని స్పష్టం చేశారు.

పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. "దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో?" అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు.

వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. "ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదు," అని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని లంచం అడిగేవారిని పట్టిస్తే రూ.25 వేల బహుమానం




తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు వరంగా మారింది. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతోంది. ఇప్పటికే పలు జిల్లాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టారు. అయితే ఇదే అదునుగా భావించిన కొందరు కేటుగాళ్లు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు కాజేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని లంచం అడిగేవారిని తనకు పట్టిస్తే పార్టీ నుంచి రూ. 25వేలు బహుమానంగా ఇప్పిస్తానని తెలిపారు.

అలాగే సదరు వ్యక్తిని పార్టీ నుంచి బహిష్కరిస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. హంటర్‌రోడ్డులోని అభిరామ్ గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను పూర్తి పారదర్శకంగా అర్హులకే అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరికైనా ఇల్లు మంజూరు చేసిందా అని ప్రశ్నించారు.

అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓర్వడం లేదన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళు మంజూరు చేస్తున్నామని, అందులో 660 పత్రాలు ఇచ్చామని, త్వరలో మిగతావి అందజేస్తానని చెప్పారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు 3వ తేదీన ముగ్గుపోసుకుని నిర్మాణాలు ప్రారంభించి దావతు చేసుకుని తనను ఆహ్వానిస్తే ఆనందంగా వస్తానని తెలిపారు. గత ప్రభుత్వం నిర్మించి పంపిణీ చేయకుండా వదిలేసిన డబుల్ బెడ్రూం ఇళ్ల పని పడతానని, 15 రోజుల్లో అర్హులకు వాటిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

# ఆ రెండు దోపిడీ, అవినీతి కుటుంబ పార్టీలు

మొదటి పేజీ తరువాయి

మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ ప్రస్తుతం రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనతోనే జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండు అవినీతి, కుటుంబ పార్టీలు, ప్రజలను మోసం చేసినవే అని ఆరోపించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదని, ఆయన కుటుంబం మాత్రం బంగారమైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడిపారని మండిపడ్డారు. గతంలో సోనియాగాంధీని తెలంగాణ పాలిట దెయ్యం అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి రాగానే ఆమెను దేవతగా పొగడటం ద్వంద్వ వైఖరిని చూపిస్తోందన్నారు.

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమం ప్రపంచ చరిత్రలో అహింసాయుతంగా సాగిన ప్రబలమైన పోరాటంగా గుర్తించదగ్గదన్నారు. స్వరాష్ట్రం కోసం 1200 మందికిపైగా యువతులు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగినట్లు గుర్తు చేశారు. అన్ని పార్టీల కన్నా ముందుగా బీజేపీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, జేఏసీలో చేరిన ఏకైక పార్టీ అని పేర్కొన్నారు.

గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ పోరాడిందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం దేశ పార్లమెంట్ లో గళమెత్తిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని, ప్రజలకు మాత్రం ఆశించిన ఫలితాలు లభించలేదన్నారు. వేల కోట్ల రూపాయలు నీటి ప్రాజెక్టుల పేరిట దుర్వినియోగమయ్యాయని మండిపడ్డారు. ఉద్యమ కాలంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసుల రబ్బరు బుల్లెట్లు, లాఠీలతో విరుచుకుపడితే దేశ వ్యాప్తంగా బీజేపీ ఎంపీలు తెలంగాణ యువతకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్ల తర్వాత ప్రజలు, మేధావులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పున:నిర్మించాలంటే బీజేపీనే ప్రత్యామ్నాయమని, ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి చేస్తాం ఒట్టేసి చెబుతూ తెలంగాణ రాష్ట్రాన్ని నీతి, నిజాయితీతో, అంకితభావంతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ పాలన, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల దోపిడీ పాలనకు తెరదించాలని, తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.

# రాజీనామాకు రెడీ -మాజీ మంత్రి హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

# చంద్రబాబు.. ఇదేనా నీ 40 ఏళ్ళ అనుభవం... కాగ్ డేటాతో కూటమి సర్కార్ పై జగన్ ట్వీట్..



ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ వేదికగా కీలక ట్వీట్ చేశారు వైసీపీ అధినేత జగన్.. ఇదేనా మీరు చెప్పుకునే దశాబ్దాల అనుభవం అంటూ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు జగన్. వైసీపీ హయాంలో చేసిన అప్పులో సుమారు 44 శాతం ఏడాదిలోనే చేశారంటూ మండిపడ్డారు జగన్. సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విసమరించారని అన్నారు.దశాబ్దాల అనుభవం ఉందని, పాలనపై మీకు లోతైన అవగాహన ఉందని చెప్పుకునే మీరు రాష్ట్రానికి చేసిందేంటని ప్రశ్నించారు జగన్.

ఈ ఒక సంవత్సరం కాలంలో, మీ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి చేసిందేమీ లేదని అన్నారు.. CAG & MOSPI విడుదల చేసిన గణాంకాలు మీ ప్రభుత్వ అసమర్థను ఆర్థిక దుర్వినియోగం గురించి దిగ్భ్రాంతికరమైన వాస్తవాలను వెల్లడిస్తున్నాయని అన్నారు జగన్.

GSDP ఆర్థిక లోటు 4.08% నుండి 5.12% వరకు పెరిగింది

GSDP ఆదాయ లోటు 2.65% నుండి 3.61% వరకు పెరిగింది

కరోనా వ్యాప్తి వంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, GSDPలో అప్పు 35.64% శాతంగా ఉందని అన్నారు.

2024-25లో మూలధన వ్యయం కోసం 23.49% రుణాలు మాత్రమే ఉపయోగించబడ్డాయని, వైసీపీ హయాంలో ఇది 33.25% శాతంగా ఉందంటూ కాగ్ డేటాను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు జగన్. జగన్ ట్వీట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.. కాగ్ డేటాతో తమ అధినేత సంధించిన ట్వీట్ కి సమాధానం చెప్పే దమ్ము కూటమి సర్కార్ కి లేదంటూ కామెంట్ చేస్తున్నారు వైసీపీ శ్రేణులు.

# యువ వికాసానికి అమరుల పేర్లు పెట్టాలి'..

మొదటి పేజీ తరువాయి

అర్హుల ఎంపికలో లోపాలున్నాయని కార్యక్రమ ప్రారంభాన్ని వాయిదా వేసుకున్న ప్రభుత్వం.. పథకానికి తెలంగాణ ఉద్యమకారుల పేరు పెట్టేందుకు మాత్రం సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపశిల్పి బీవీఆర్ చారి పుట్టిన రోజు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు కావడం సంతోషకరమన్నారు.

కవులు లోపాలు ఎత్తిచూపాలి..

కవులు, సాహితీవేత్తలు పాలనలో లోపాలను ఎత్తి చూపాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పాలకుడి స్థానంలో ఎవరున్నా కవులు, సాహితీవేత్తలు ఈ పని చేయాలని సూచించారు. తెలంగాణ గడ్డలోనే ధిక్కారం ఉంటుందని.. అదే స్థాయిలో ప్రేమ కూడా ఉంటుందని గుర్తు చేశారు. చిన్న పిల్లలు బతుకమ్మ పాటలు నేర్చుకుంటేనే తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, వైభవం, విశిష్టత వందల ఏళ్లు నిలిచి ఉంటుందని తెలంగాణ జాగృతి పని చేసిందని గుర్తు చేశారు. యువ కవులు రచనలతో తెలంగాణ సాహిత్యం వందల ఏళ్లు వర్ధిల్లుతుందనే అన్ని భాషల్లో యువ కవి సమ్మేళనం నిర్వహించామన్నారు.

35 ఏళ్ల లోపు కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేశారని తెలిపారు. కేసీఆర్ దిక్సూచీలా, దారిదీపంలా నిలబడి ఉద్యమ దిశానిర్దేశం చేశారని.. ఆయన సాగించిన పోరాటాలు, వందలాది మంది త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రోజు ఈ రోజు అన్నారు. తెలంగాణ వనరులను పరిరక్షించుకోవాలన్నా, నీళ్లు.. నిధులు హక్కులు కాపాడుకోవాలన్న అందుకు కవులు, సాహితీవేత్తలు సహకారం అవసరం అన్నారు. ఈ అంశాలపై తెలంగాణ జాగృతి చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూత అందించాలని కోరారు.

జై తెలంగాణ అనని సీఎం..

సుదీర్ఘ పోరాటం, వందలాది మంది బలిదానాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జై తెలంగాణ అని నినదించని సీఎం.. రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అంతకుముందు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలో ఆమె జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం మాట్లాడుతూ జాగృతి కొత్త కార్యాలయంలో జెండా ఆవిష్కరణ తనకెంతో గర్వకారణమన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసుకున్న అమరవీరులకు కనీసం సరైన నివాళులు అర్పించని ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమన్నారు.

# తెలంగాణపై ప్రేమ తగ్గదు.. కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణా రత్నాలుగా, భరతమాత ముద్దుబిడ్డలుగా, తెలుగుతేజాలుగా అమెరికాలో అందరూ రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణ నినాదాన్ని సగర్వంగా చాటిచెప్పాలని సూచించారు. గత ఎన్నికలను ప్రస్తావిస్తూ బిడ్డ పుట్టినాక తల్లికి అనారోగ్యం వస్తే బిడ్డను మరో కుటుంబ సభ్యునికి అప్పగిస్తారని, అలానే ప్రస్తుతం తెలంగాణ లో వేరే పార్టీ అధికారంలో ఉన్నదని అన్నారు. త్వరలోనే ఆ బిడ్డ తమ చేతికి వస్తుందని చెప్పారు. గాలివాటంగా వచ్చిన రాష్ట్రం తెలంగాణ కాదని, ఎందరో అమరవీరుల పోరాటంతో కేసీఆర్ 14ఏళ్ల మొక్కవోని పట్టుదలతో సాధించుకున్నదని అన్నారు. బోధించు-సమీకరించు-పోరాడు అన్న అంబేద్కర్ నినాదమే కేసీఆర్ ఊపిరి అని చెప్పారు

# తప్పు చేసినవాడికి కులమేంటి..?



ముగ్గురు యువకులను పోలీసులు రోడ్డుపై కొట్టిన ఘటనకు సంబంధించి ఆమె తొలిసారిగా స్పందించారు. వారిని పరామర్శించేందుకు నేడు మాజీ సీఎం జగన్ తెనాలి వెళుతున్న నేపథ్యంలో ఆమె విలేకరులతో పలు విషయాలు వెల్లడించారు. విజయవాడ సత్యనారాయణపురం మోడల్ పోలీస్ స్టేషన్ ఈ రోజు డీజీపీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెనాలి ఘటనకు సంబంధించిన యువకులపై ఎన్ని కేసులు ఉన్నాయో డీజీపీ వివరాలు మీడియాకు తెలియజేశారని గుర్తు చేశారు. ఒక గంజాయి బ్యాచ్ పోలీస్ డిపా ర్ట్మెంట్ మీద చేయి చేసుకున్నప్పుడు, జరిగిన ఘటనను రాజకీయరంగు పులిమి, కులం మతం అంటగట్టటం ఏంటన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పోలీస్ డిపార్ట్మెంట్ ఏ విధంగా పనిచేస్తుందన్నారు. మాస్క్ అడిగిన పాపానికి గతంలో డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై రెక్కలు విరిచి నడిరోడ్డుపై చొక్కా విప్పిన సందర్భాన్ని మర్చిపోయారా అని జగన్‌ను అన్నారు.ఆరోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేసినప్పుడు..మా కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ సమర్థించుకున్నాడని తెలిపారు. రాజమండ్రిలో వరప్రసాద్ అనే వ్యక్తి ఇసుక మాఫియా గురించి మాట్లాడితే పోలీస్ స్టేషన్లో కూర్చోపెట్టి శిరోముండనం చేశారని గుర్తు చేశారు. ఆరోజు వరప్రసాద్, డాక్టర్ సుధాకర్ ఇళ్లకు వెళ్లి జగన్‌ఎందుకు పలకరించలేదు అన్నారు. పులివెందులలో ఓ మహిళను హత్య చేస్తే తాము అక్కడికి వెళ్తే మాపై కేసు పెట్టారని గుర్తు చేశారు. ఈరోజు రాజకీయ లబ్ధి కోసం కులాలను మతాలను రెచ్చగొట్టడం కోసం జగన్ గంజాయి బ్యాచ్ వారి ఇంటికి వెళ్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసులను వారి పని సక్రమంగా చేసు కోనివ్వాలని సూచించారు. గత ప్రభుత్వంలో హోంశాఖ సీఎం, హోంమంత్రి చేతుల్లో లేదని సజ్జల కనుసన్నల్లో ఉందని ఆరోపించారు. వైసీపీ నాయకులు సిగ్గులేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏపీ వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు..

సత్యనారాయణ మోడల్?పోలీస్?స్టేషన్లో ఒక జిమ్, యోగా విభాగాలను ఏర్పాటు చేశారని అన్నారు. దీని ద్వారా పోలీసులకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. మహిళలతోపాటు చిన్నారులు వస్తే వారు ఆడుకోవటానికి ఒక జోన్ ఏర్పాటు చేశారని. రౌడీ షీటర్లకు ఫేస్ రికగ్నైజేషన్ పెట్టారని తెలిపారు. ఇందుకోసం టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఈ పోలీస్టేషన్ పరిధిలో రెండువందల కెమెరాలు పెట్టామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. తమ ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు లేవు, హౌస్ అరెస్టులు లేవని స్పష్టం చేశారు. తాము పరదాలు కట్టుకుని దాక్కుని వెళ్లడంలేదని చెప్పారు. ప్రజలతో, ప్రజల మధ్య తిరుగుతున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# బీజేపీ వదిలిన బాణం కవిత : మధుయాష్కీ

ఎమ్మెల్సీ కవిత బీజేపీ వదిలిన బాణమని, బతుకమ్మ పేరుతో బతుక నేర్చారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. బీజేపీ డైరెక్షన్ మేరకే కవిత పనిచేస్తున్నారని, ఇక్కడ బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ బలపడుతుందని అన్నారు. అదే కోణంలో లేఖ అంశం తెరమీదకు తెచ్చారని చెప్పారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు మోదీతో సెల్ఫీలు దిగారని గుర్తు చేశారు. బీజేపీ వ్యూహరచనలో భాగంగానే కవిత ఇలా మాట్లాడుతున్నారని అన్నారు. జాగృతి పేరుతో దోచుకున్న సొమ్ము ని దాచుకోవడానికే జాగృతి బలోపేతం చేస్తా అంటున్నారన్నారు.

కేసీఆర్ జాతి పిత కాదు తెలంగాణ పిశాచి అని విమర్శించారు. కవితను చేర్చుకునేంత దరిద్రం కాంగ్రెస్ పార్టీకి పట్టలేదని అన్నారు. ఆమె నిజామాబాద్ జిల్లాల్లో జీఎస్టీ స్కాంలకు పాల్పడ్డారని ఆరోపించారు. రూ. 800 కోట్ల కుంభకోణం జరిగిందని అన్నారు. అవినీతిని కప్పి పుచ్చుకునేందుకే డ్రామా ఆడుతున్నారని అన్నారు. జాగృతి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో ట్రైనింగ్ ఇవ్వకుండా నిధులు దోచేశారని ఆరోపించారు. జాగృతి ఓ అవినీతి సంస్థ అని అన్నారు. కవితకు కేసీఆర్ జాతిపిత కావచ్చునని, తెలంగాణకు ఆయన పిశాచి అని అన్నారు. కవిత చిన్న లేడీ మాఫియా డాన్ అని ఆరోపించారు.

ఆమె చేయని వ్యాపారాలు లేవన్నారు. చేయని స్కాంలు లేవని అన్నారు. బ్యూటీ పార్లర్ నడుపుతున్న కవితకు కోట్ల విలువ చేసే బిల్డింగ్స్ బంజారా హిల్స్ లో ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. బంజారా హిల్స్ లో ఆమెకు రూ. 2 వేల కోట్ల విలువ చేసే ఆస్తులున్నాయని అన్నారు. చెట్ల పేరుతో సంతోష్? కోట్ల రూపాయల స్కాం చేశారని అన్నారు. ఆయన ఇప్పుడెందుకు మొక్కలు నాటడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటేనే బందిపోటు దొంగలని వాళ్ల స్కాంలపై విచారణ జరిపించాలని అన్నారు.

అలాంటి వారిని శిక్షించే వారు నిద్ర పోకూడదని చెప్పారు. కేటీఆర్ కి అమెరికా లో పెట్టుబడులు ఉన్నాయని,



అవి చూసుకొని రావడానికి వెళ్ళారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకపోతే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు మొజాంజాహీ మార్కెట్ లో పూలు అమ్ముకునేవారన్నారు. కవిత తెలంగాణ తో పాటు ఏపీ లో బ్యూటీ పార్లర్ పెట్టుకునేవారని అన్నారు.

# పాడిచేడులో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి బారీ విరాళం

### రూ.లక్షా 116 విరాళం అందజేసిన బీజేపీ మండల మాజీ అద్యక్షుడు దీటి సందీప్



మోత్కూర్ , 02జూన్ (క్రాంతి న్యూస్) :మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన బీజేపీ మండల మాజీ అద్యక్షుడు దీటి సందీప్ బారీ విరాళం అందజేశారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు ఆయన రూ.లక్షా 116 విరాళం అందజేశారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణంలో గ్రామస్తులంతా బాగస్వాములు కావాలని, ఉడతాబక్తిగా తనవంతుగా ఆలయానికి విరాళం అందజేసినట్లు సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందజేసిన దీటి సందీప్ ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టపతి రామలింగం గ్రామ పెద్దలు పేలపూడి సత్యనారాయణ చౌదరి, మాజీ సర్పంచ్ పేలపూడి మదు,శ్యామ్, దెందే యాదగిరి,పర్వతం షణ్ముఖచారి,సింగిల్ విండో డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, నర్రె నర్సింహ, మల్లం రమేష్, దెందే మల్లేష్, కాసర్ల అంజయ్య, బీసు అనిల్,బండ చిన లింగయ్య, కాసర్ల సైదులు, కప్పె మల్లేష్, గందె రమేష్,పట్టూరి శంకర్,వీరయ్య,మురారిశెట్టి జిడయ్య, నర్రె సురేష్, తొంట స్వామి,ఎల్లయ్య,సలీంగంజి సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



మోత్కూర్ , 02జూన్ (క్రాంతి న్యూస్) :యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు జంగ శ్రీను ఆద్వర్యంలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించి జాతీయ పతకాన్ని, బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పొన్నెబోయిన రమేష్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి,చిప్పలపల్లి మహేంద్రనాథ్,DVMC మెంబర్ దాసరి తిరుమలేష్,జిల్లా నాయకులు మర్రి అనిల్, మంచె గోవర్ధన్,డబ్బేటి శైలజ,కొండ సోంమల్లు,గుంటీ దేవా, పట్టణ ప్రదాన కార్యదర్శి గజ్జి మల్లేష్,జిల్లా యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, చొల్లేటి నరేష్,పట్టణ మహిళా అద్యక్షులు కట్ట ఇంద్రజ్యోతి,వార్డు అద్యక్షులు అన్నందాసు విద్యాసాగర్,చేతరాశి వెంకన్న,ఎలాగందుల అమరేందర్,తాటి లక్ష్మణ్,కూరెళ్ళ సైదులు,BRSV అద్యక్షులు జంగ శివ,సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు జిట్ట సాయికుమార్,దాసరి నవీన్ కుమార్,పొన్నెబోయిన మచ్చగిరి,నాయకులు నకిరేకంటి శ్రీను,MD జలాల్ కూరెళ్ళ ఇంద్రశేఖార్,కొమ్ము సైదులు,అన్నందాసు రామలింగం,కోక బిక్షం, కూరెళ్ళ నాగరాజు,చెడిపల్లి ఆనంద్,కూరెళ్ళ రమేష్,చుక్క అశోక్, బందేల శ్రీను,కూరెళ్ళ శ్రీశైలం,గడ్డం స్వామి,అన్నందాసు మచ్చగిరి, బొడ్డుపల్లి సర్వయ్య,దండ్ల కల్యాణ్,గజ్జెల్లి మల్లికార్జున్,జంగ నరేష్,మన్నె నర్సింహ, కొయ్యలకారి వెంకన్న,చిట్టి బాబు,రుద్రపల్లి గణేష్,కూరెళ్ళ సురేష్, బత్తిని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కమిటీ సభ్యులుగా భూక్య శ్రావణ్ కుమార్



హనుమకొండ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ లో ఇటీవల జరిగిన ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ రాష్ట్ర మహాసభ లో భూక్య శ్రావణ్ కుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ నాయక్, రాష్ట్ర కమిటీ లో తీసుకున్నారు. జర్నలిస్టు పక్షాన చురుకుగా పాల్గొంటున్న శ్రావణ్ కుమార్ ను రాష్ట్ర కమిటీలు తీసుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాకు ఈ బాధ్యతలు రాష్ట్ర కమిటీ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులకు కార్యదర్శిలకు జిల్లా నాయకులకు మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ గిరిజన సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయక్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్ భగవాన్ నాయక్ రవి నాయక్ భీముడు రాము కళ్యాణి భాస్కర్ జిల్లా నుండి హుస్సేన్ నాయక్ లావుడియా రాజు నాయక్ సిద్దు నాయక్ మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ మాజీ జెడ్పిటిసి సత్యవతి బిక్షపతి బిల్డర్ రవీందర్ నాయక్ సాంబయ్య నాయక్ భూక్య కిరణ్ రామ్ కుమార్ భూక్య మోహన్ నాయక్ భూక్య రాజు నాయక్ బిల్డర్ లకావత్ సుమన్ నాయక్ కరంతోట్ తిరుపతి రాజేష్ వెంకన్న రామన్న అజ్మీర వెంకట్ సునీల్ మురళి నాయక్ అజ్మీర వెంకటేష్ నాకు సహకరించిన రాష్ట్ర జర్నలిస్టు బృందానికి మరియు ప్రతి జర్నలిస్టుల బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న రాష్ట్ర ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ సభ్యులు భూక్య శ్రావణ్ కుమార్ అందరికీ ధన్యవాదాలు తెలపడం జరిగింది



# హనుమకొండ జూలైవాడ పిఎంహెచ్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జ్యోతి ను సస్పెండ్ చేయాలి



హనుమకొండ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు మెనూ ప్రకారం భోజనం అందించకుండా తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న పీఎంహెచ్ హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని హనుమకొండ డిటిడిఓ ప్రేమకల రెడ్డి గారికి వినతి పత్రం అందించిన గిరిజన ప్రజా సంఘాల నాయకులు ఈ సందర్భంగా కునుసోతు మురళి నాయక్ మరియు అజ్మీరా వెంకట్ నాయక్ బానోతు భాస్కర్ నాయక్ లావుడియా రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల బాగోగులు చూసుకునే హాస్టల్ వార్డెన్ తన నిర్లక్ష్యం వల్ల అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయింది అందులో భాగంగా గత నాలుగు రోజుల క్రితం హాస్టల్లో జరిగిన సంఘటన దృష్ట్యా ఓ హాస్టల్ అమ్మాయి యొక్క తల్లిదండ్రులు సుబేదారి పిఎస్ లో మిస్సింగ్ కేసు పెట్టడం జరిగింది అమ్మాయి యొక్క తల్లిదండ్రులు తమ కూతురు కోసం హాస్టల్ కు వెళ్లగా మా అమ్మాయిని పిలవండి అనే వివరణ కోరగా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తూ అమ్మాయి యొక్క తల్లిదండ్రులతో మాట్లాడకుండా మీ అమ్మాయి ఎక్కడుందో నాకు తెలియదు నాకు సంబంధం లేదు అంటూ వెటకారంగా మాట్లాడుతూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని అమ్మాయి యొక్క తల్లిదండ్రులు సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది తరువాత సుబేదారి పోలీసులు అమ్మాయి ఆచూకీ తెలుసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకోవచ్చి అమ్మాయి యొక్క తల్లిదండ్రులను అప్పజెప్పడం జరిగింది ఈ విషయంపై గిరిజన ప్రజాసంఘాల నాయకులు హాస్టల్ వార్డెన్ జ్యోతి మేడం ను వివరణ కోరగా తప్పుడు సమాచారం ఇచ్చి కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు హాస్టల్లో చదువుకునే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు క్రమశిక్షణ రహితంగా వ్యవహరిస్తున్న వార్డెన్ జ్యోతి మేడం ను తక్షణమే సస్పెండ్ చేయాలని హన్మకొండ డిటిడిఓ గారికి కోరడం జరిగింది వార్డెన్ జ్యోతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సస్పెండ్ చేయని యెడల గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిక జారీ చేశారు

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్



భద్రాద్రి కొత్తగూడెం ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా ఎస్పీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర సాధన కోసం జీవితాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ నుండే తెలంగాణ ఉద్యమానికి ఆరంభమైందని గుర్తుచేశారు. ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, జిల్లాకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పేరు, కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఇలాంటి అభివృద్ధి చర్యల వల్ల తెలంగాణ దేశంలోనే అన్ని రంగాల్లో ముందు నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డిసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీసు అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో జరిగిన కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ విభాగానికి చెందిన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): కొత్తగూడెం ఏరియాలో 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.00గంటలకు జిఎం ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ పతాక ఆవిష్కరణను జాతీయ గేయాన్ని ఆలపిస్తూ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసి ఆవిష్కరించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ తల్లికి మరియు ప్రొ.జయశంకర్ కి పూల మాలలు వేసి అలంకరించారు. అలాగే అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ ప్రారంభించడం జరిగింది. అంతకు ముందు గనులపై మరియు డిపార్ట్మెంట్లలో పిఓలు, ఏజెంట్, మైన్/డిపార్ట్మెంట్ అధిపతులు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మరియు జాతీయ గేయాన్ని ఆలపించారు. అదే విధంగా ఉదయం 10.00 గంటలకు ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని పదకొండు (11) సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పదంతో పనేండవ (12) సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని అన్నారు. సి & ఎండి ఎన్. బలరాం దిశా నిర్దేశానుసారం మన రాష్ట్రంలోనే మన సంస్థ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకొని పనేండవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రగతివనం రుద్రంపూర్ నందు సాయంత్రం ఏడు గంటల నుండి వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జక్కుల గట్టయ్య, సాంప్లింగ్ మజ్దూర్, ఆర్.సి.హెచ్.పి ని సన్మానించడం జరిగింది. అలాగే సెంట్రల్ ఫంక్షన్ కార్పొరేట్ నందు ఉత్తమ ఉద్యోగిగా పానుగంటి రాంబాబు, జనరల్ అసిస్టెంట్, జే.వి.ఆర్.ఓ.సి.II ని సంస్థ చైర్మన్ చే సన్మానం జరుగునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు , ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వట్టికొండ.మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, అధికారులు సిహెచ్ రామకృష్ణ, కే హనా సుమలత, కే సూర్యనారాయణ రాజు, బి.రవీందర్, బి.శివకేశవరావు, ఎన్ యోహాను, టి. సత్యనారాయణ, ఎం. వెంకటేశ్వర్లు, మదన్మోహన్, బి. మాధవ్, కే. శేష శ్రీ, ఎం మురళి, బి.తౌరియా, యూ అభిలాష్, సేవా సెక్రటరీ వై అనిత, జిఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీలు కే. సౌజన్య, సిహెచ్. సాగర్, ఇతర అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది మరియు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల రాజకీయ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మోత్కూర్ , 02జూన్ (క్రాంతి న్యూస్) :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లాఅద్యక్షులు ఎడ్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంత మాత్రన ప్రజల బతుకులు మారలేదు, నీళ్ల నిదులు నియామకాల కోసం ఏర్పడ్డ ఈ రాష్ట్రా ఆత్మగౌరవాన్ని అస్తిత్వాన్ని ఇద్దరు ముఖ్యమంత్రులు విఫలం చేశారు.అమరవీరుల ప్రాణ త్యాగాల నుండి పురుడు పోసుకున్న ఈ విద్యార్థుల రాజకీయ పార్టీ కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య వైద్యం అందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుంది. రానున్న , స్థానిక ఎన్నికల్లో యువతరం ముందుకొచ్చి విద్యార్థుల రాజకీయ పార్టీ తరఫున పోరాడి అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ ఇజ్జగిరి కమలాకర్, మహిళా అద్యక్షురాలు శ్రీమతి సాత్విక రెడ్డి, బాగవతుల సాయి మహేష్, మోత్కూర్ మండల అద్యక్షుడు మల్లెబోయిన మహేష్ బాబా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రామవరం శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మండలంలోని రామవరం నాగయ్య గడ్డ లో గల శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో నేటి నుండి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది. మంగళవారం ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యాలు, మంగళ తోరణ బంధనం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, గోపూజ, రక్షాబంధనం, దీక్షా దారణం యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన . సాయంత్రం 4 గంటల నుండి వాస్తు క్షేత్రపాలక యోగిని నవగ్రహ సర్వతోభద్ర మండపం షాడోషస్తంభ ఆవాహనాలు అగ్ని ప్రతిష్టాపనము ప్రతిష్టాంగ హెూమములు జలాధివాసము నిరాజన మంత్రపుష్పములు నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 8 గంటలకు పేద పారాయణాలు క్షీరాధివాసం వంటి కార్యక్రమాలు



జరుగుతాయి. ఉదయం 10 గంటలకు లక్ష్మీ గణపతి హెూమం, చండీ హెూమం, ప్రతిష్టాంగ హెూమాలు జరుగుతాయి. సాయంత్రం 4 గంటల నుండి రుద్రహెూమం, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రహెూమం, సూక్త హెూమాలు నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు ధాన్య, పుష్ప పంచశయ్యాది వాసములు నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరగనుంది. గురువారం ఉదయం 5:30 గంటలకు గణపతి పూజ, పంచస్థానార్చనలతో పాటు ప్రతిష్టాంగ హెూమాలు జరుగుతాయి. 7 గంటలకు గర్త న్యాసం, దాతున్యాసం, రత్న న్యాసములు చేపడతారు. ఉదయం 8 గంటలకు శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయ, సుబ్రహ్మణ్యేశ్వర, నంది, ఉష్ణ వాహన శిఖర మరియు నాగ ప్రతిష్ట, యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. గురువారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించబడుతుందని తెలియజేశారు.

## ప్రజలు ప్రతిరోజు యోగా చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




ములుగు జిల్లా ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): ప్రజలు ప్రతిరోజు యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్నటువంటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగానే ప్రజలలో, ఇతర సంస్థలలో యోగా, ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలను పెంపొందించే క్రమంలో సోమవారం మంత్రి సీతక్క ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ యోగ అనేది మన భారత సనాతన జీవన విధానం అని ఇప్పుడు ఉన్నటువంటి జీవితంలో ఒత్తిడి పెరుగుతుందని పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకొని మనశ్శాంతితో ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి రోజు కనీసం ఒక 20 నిమిషాల నుంచి అరగంట ప్రజలందరూ యోగా చేసుకోవాలని కోరారు. ఆరోగ్యాన్ని అందించడంలో యోగా చాలా చక్కని ప్రాముఖ్యత పోషిస్తుందని చెప్పారు. ఈనెల 21 జూన్ రోజున అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే తాను కూడా స్వయంగా యోగా చేసుకుంటానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ యోగ టీచర్స్ శ్రీ గురు శివకృష్ణ, కె హరిత ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ తుల రవి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్,కొత్తపల్లి బాబు రావు, జ్యోతి, రాజేందర్, కూషణ జయ, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!!

### మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



చిట్యాల,02 జూన్ (క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ 11వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి జాతీయ జెండా ఆవిష్కరించిఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఈ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు యువకులు 1200 మంది బలిదానం చేసుకొని చనిపోయిన దాన్ని చూసి చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వాలని నిర్ణయించుకొని రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా పర్వాలేదని తెలంగాణ రాష్ట్ర విభజన బిల్లును పెట్టి ఆమోదింపజేసి మనకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని ఆమెకు మనం ఎంతో రుణపడి ఉన్నామని అలాగే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తూ ప్రజాపాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఎన్నో మన్ననలు పొందుతున్నారని గతంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీల అందరికీ ఎలాంటి సంక్షేమ పథకాలు అందించక అనేక ఇబ్బందులకు గురి చేస్తూ తమ స్వలాభం కోసం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని దోపిడీ చేసిన కేసీఆర్ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అదే తీరుగా ప్రజా సంక్షేమ పథకాల అమలు అందరికీ అందిస్తున్నామని కొనియాడారు ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార దొడ్డి కిష్టయ్య సీనియర్ నాయకులు కామెడీ రత్నాకర్ రెడ్డి టౌన్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్ నాయకులు రాంబాబు ఏరుగొండ గణపతి చిలుముల రాజమౌళి మెరుగు సంపత్ మటిక రవీందర్ బుర్ర మల్లేష్ కుమారస్వామి నాగరాజు శివరామకృష్ణ సరిగమల సది తిరుపతి శృంగారపు రంగాచారి కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి శరత్ ఆకుల ఆదిరెడ్డి గుర్రపు అశోక్ శనిగరం మొగిలి మైసయ్య గుర్రపు నరసయ్య ఆరెపల్లి నరసింహ రాములు మహిళా మండల్ నాయకురాలు సుమలత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### జిల్లా అధికారులు చేస్తున్న సేవలను మరవలేము



ములుగు జిల్లా ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నదని, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సోమవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగడి మైదానంలో జరిగిన కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం పోలీసు వందనము స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ పేదల సంక్షేమం, సమగ్ర పాలసీ ల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ పేరుతో ముందుకు సాగుతున్నదని, ఈ డివిజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు భగవద్గీతగా మారి తెలంగాణ రాష్ట్ర రూపు రేఖలు మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో పలు పథకాలను అందచేయడం జరుగుతుందని, దీంతో పాటు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. అంతేకాకుండా ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలని లక్ష్యంతో 500 రూపాయలకే వంట గ్యాస్ అందచేయడం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతున్నదని అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారి పిల్లలకు బాలామృతం అందజేయడం జరుగుతుందని, గతంలో వికలాంగులను గుర్తించడం కోసం ఏడు రకాల వైఫల్యాలు మాత్రమే సదరం క్యాంపుల్లో గుర్తించగా నేడు 21 రకాల వైకల్యాలను గుర్తించి గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం ద్వారా పేదలకు ఒక లక్ష 116 రూపాయలు అందించడం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పేదలకు పని దినాలు కల్పించడం, రైతు రుణమాఫీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, రానున్న రోజులలో జిల్లా అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం...!!!

### పోలీస్ మెడల్ గ్యాలంట్రీ అవార్డుకు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఎంపిక

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందుకున్న కృష్ణ ప్రసాద్ గౌడ్...



చిట్యాల,02 జూన్ (క్రాంతి న్యూస్ ): వృత్తిలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ గ్యాలంట్రీ అవార్డును అందుకున్నారు. హన్మకొండ జిల్లా అంబాల గ్రామానికి చెందిన గుర్రం భాగ్యలక్ష్మి సుదర్శన్ గౌడ్ పుణ్య దంపతులకు ద్వితీయ కుమారుడిగా జన్మించిన గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి..తాను కోరుకున్న ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించి..మొదటగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరీ ఎస్ఐగా విధుల్లో చేరాడు. తర్వాత ములుగు జిల్లా వాజేడులో పోస్టింగ్ తీసుకుని అక్కడ మూడు సంవత్సరములు పని చేశాడు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో రెండు సంవత్సరాలు, చిట్యాలలో రెండు సంవత్సరాలు పనిచేసి ములుగు జిల్లా ఏటూర్ నాగారంకు బదిలీపై వెళ్లి విధులు నిర్వహిస్తూ..పేరూర్ పోలీస్ స్టేషన్ కు బదిలై ప్రస్తుతం అక్కడ విధులను నిర్వహిస్తున్నారు. అక్కడ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు ఏనలేని సేవలను అందిస్తున్న గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు పోలీస్ మెడల్ గ్యాలంట్రీ అవార్డును అందించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, తోటి ఉద్యోగులు, జిల్లా అధికారులు, ప్రజలు ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రపంచమంతా గాఢ నిద్రలో ఉంటే..తాము మాత్రం మేలుకొని శాంతి భద్రతల పరిరక్షణలో కాపలా కాసే వృత్తిలో ఉన్నామని, ఎండనకా..వాననకా, రేయనకా..పగలనకా, కుటుంబంతో కలిసి జీవించి, మరణించే వరకు నిత్యం సేవ చేసే వృత్తిని ఎంచుకుని..24 గంటల పాటు నిరంతరం విధులను నిర్వహిస్తూ..పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం అనే పదానికి వన్నె తెచ్చేలా..ఏ ఆపదైనా తనను ఆశ్రయిస్తే..ప్రతి ఒక్కరి పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ..ప్రభుత్వం అంటేనే పోలీసులు అనేలా గుర్తుకు వచ్చే విధంగా..అన్ని పరిస్థితుల్లో..అన్ని వేళల్లో తనను ఆశ్రయించిన ప్రజలకు న్యాయం చేయడంలో..సంపన్నుడు మొదలు..అతి సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ..ప్రతి అవసరానికి సాయం కోరిన వెంటనే స్పందించే తత్వం గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ ది అని ప్రజలు కొనియాడుతున్నారు. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే..అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి..వారి భద్రతకు భరోసాను ఇచ్చేది..ఆస్తులను రక్షించేది పోలీసులని, శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరాలను నియంత్రించడం పోలీసుల కీంకర్తవ్యమని భావించి నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ అధికారి గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు రావడం పట్ల ఆయన స్వగ్రామం అంబాల గ్రామంలోనే కాకుండా ఆయన ఎస్ఐగా విధులు నిర్వహించిన వివిధ మండలాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి, కీలక బాధ్యతలు పొంది.. పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కోరుతున్నారు

## సీతక్క ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మండల సాధన సమితి

### చరిత్ర పుటల్లో నిలిచేలా మండలానికి ప్రత్యర్థి పార్టీ నాయకుడి పేరు

### నూతన రాజకీయ ఒరవడికి నాంది పలికిన సీతక్క

### జగదీశ్వర్ అంత్యక్రియల్లో జెడి మల్లంపల్లి ని కోరిన సాధనసమితి నాయకులకు స్పందించని సొంత పార్టీ నేత కేటీఆర్



ములుగు జిల్లా ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): మల్లంపల్లి ని జేడీ మల్లంపల్లి మండలం గా ఏర్పాటు చేసినందుకు గాను ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో మంత్రి సీతక్కను మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో మంత్రి సీతక్క మల్లంపల్లి ని జేడీ మల్లంపల్లిగా ఏర్పాటు చేసిన తీరు చరిత్ర పుటల్లో నిలిచిపోయే అంశంగా ఉంటుందని, ప్రత్యర్థి పార్టీ నాయకుడి పేరును నూతన మండలాలంగా చేసిన గ్రామానికి పెట్టడం నూతన రాజకీయ విలువల వరవడికి నాంది పలికిందన్నారు. గతంలో మల్లంపల్లి వాస్తవ్యుడిగా ములుగు జిల్లా మొట్టమొదటి జడ్పీ చైర్మన్గా కొనసాగిన కుసుమ జగదీశ్వర్ తన స్వగ్రామాన్ని మండలం గా చేసుకోవాలని ఆకాంక్షతో చాలా ప్రయత్నం చేశాడు సొంత పార్టీలో ని అధినాయకులతో పలుమార్లు ప్రజా వేదికల మీద బహిరంగంగా మండల ఆకాంక్షను కోరినప్పటికీ అది నెరవేరలేదు. చివరికి 2023 జూన్ 11న అనారోగ్య కారణంతో కుసుమ జగదీశ్వర్ మరణించిన రోజున అంత్యక్రియలకు హాజరైన టిఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కేటీఆర్ ను మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు మీడియా పాయింట్ వద్ద తొలిసారిగా జేడీ పేరు మీదుగా మల్లంపల్లి మండలాన్ని చేసి ఆయన ఆత్మకు ఘనమైన నివాళినివ్వాలని చేయాలని కోరితే సరైన విధంగా స్పందించలేదని అయినప్పటికీ ఈ రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క తన విషయాల హృదయంతో ప్రత్యర్థి నాయకుడైన ప్రజల కోసం పనిచేసాడని గుర్తించి ఈ రూపంగా తగిన గౌరవం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలి

### ములుగు జిల్లా వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి మోహన్లాల్



ములుగు జిల్లా ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): ములుగు జిల్లా వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి మోహన్లాల్ తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎందరో మహానుభావులు కృషి ఫలితంగా సాధించుకున్నామని, ఈ విధంగా సాధించుకున్న తెలంగాణలో ప్రతి ఒక్కరూ ఉద్యోగులు నియమ నిబద్ధలతో సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉత్తీర్ణులు అవ్వాలని సూచించారు, ఈ తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్పతి ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, సూపరిండెంట్లు ,ఆరోగ్య విద్యా బోధకులు బూర తిరుపతయ్య, చిదురాల భాస్కర్,, సిబ్బంది వైద్య విద్యార్థులు , నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుధారాణి వైస్ ప్రిన్సిపల్ రాజమణి టీచింగ్ ఫ్యాకల్టీ నర్సింగ్ విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దశాబ్దాల పోరాటానికి ఫలితం ప్రత్యేక తెలంగాణ

### దశాబ్ది కాలంలో అభివృద్ధికి ప్రతీకగా పటాన్ చెరు

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు,02 జూన్ (క్రాంతి న్యూస్ ): దశాబ్దాల కాలపు ప్రజల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం.. తోడ్పాటుతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని. అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణల కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తొలిదశ పోరాటం బీజం వేయగా.. మలిదశ పోరాటంలో. సబ్బండ వర్గాలు ఒక్క తాటిపై నిలిచి సుదీర్ఘ స్వప్నాన్ని సాకారం చేసుకున్న మరుపు రాని రోజు అన్నారు.పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబనను అందించడం జరిగిందని తెలిపారు.విద్యా వైద్యరంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడంతోపాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా కేజీ నుండి పీజీ వరకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు.ప్రజలందరి సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని కమాన్ వద్ద మరియు చిలుక నగర్ డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్ వద్ద జాతీయ జెండా తో పాటు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అలాగే ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డిసి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్లలో యాభై ఏండ్ల అభివృద్ధి చేసి చూపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఐదేండ్లు వెనక్కి తీసుకుపోయింది. రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వాళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతులకు మిగిలింది కన్నీళ్లే. 420 హామీలు ,ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది . అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం చెందింది. ఎన్నికల ముందు ఒకమాట , ఎన్నికల తరువాత ఒకమాట ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయమని అడిగితె ముఖ్యమంత్రి గారు ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్టు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చెప్పారు కానీ ఏమి చేయలేక పోయారు.... పదేండ్ల మోడీ పాలనలో దేశంకు , తెలంగాణ రాష్టానికి చేసింది ఏమి లేదు తెలంగాణ నేలపై విషం చిమ్మడం ,తెలంగాణ కు సాగు నీటి ప్రాజెక్టు కు జాతీయ హొదా ఇవ్వలేదు . ఒక నవోదయ , ఒక మెడికల్ కాలేజ్ ఇవ్వలేదు. నిత్యావసర ధరలు , పెట్రోల్ , డీసెల్ ధరలు పెంచుతూ , ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఎప్పటికైనా ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ పార్టీయే .ఎప్పటికైనా తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పాల్వంచ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): పాల్వంచ మండలం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ దారా ప్రసాద్ జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ విజయ్ చందర్, సీనియర్ సహాయకులు మధు, మండల గిర్ధవార్లు రవికుమార్, నలిన్ కుమార్ , జూనియర్ సహాయకులు, సతీష్, శ్రవణ్ కుమార్, ప్రశాంత్,సుజాత , మరియు , కార్యాలయం సిబ్బంది నాగరాజు, ఉప్పలయ్య , దేవమ్మ , నిర్మల , వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన హరీశ్ రావు




మేడ్చల్ మల్కాజ్గిరి,02 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్లో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్రావు, సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,సహచర ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎన్నో ఉద్య మాలతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని హరీశ్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# 2004 -2005 సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాల్వంచ,02 జూన్ (క్రాంతి న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో వజ్రా హోటల్లో కేటీపీఎస్ 10వ తరగతి స్కూల్ 2004 సంవత్సరం 2005 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం పాఠశాలకు వెళ్లి పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులతో క్లాస్ చెప్పించుకొని పాత ఉపాధ్యాయులు తెచ్చుకొని పాత రోజులు గుర్తుకు తెచ్చుకొని మరల క్లాస్ చెప్పించుకొని పాత రోజులు గుర్తు చేర్చుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు , పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి





చెన్నారావుపెట,02 జూన్ (క్రాంతి న్యూస్ ): చెన్నారావుపేట మండలం, కాల్ నాయక్ తండాకు చెందిన బానోత్ బాలు అనే రైతు ఆదివారం తన వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్ యొక్క స్టాటర్ తీస్తున్న క్రమంలో విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు.సుమారు 7:00 సమయంలో సమీపంలోని ఇతర రైతు యొక్క వ్యవసాయ భూమిలో పల్టర్ కొడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెంది పడి ఉన్న బాలుని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం మృతునికి. భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి,02 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్లో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్రావు, సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి , మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,సహచర ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎన్నో ఉద్య మాలతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని హరీశ్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ రేట్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




మేడ్చల్ మల్కాజ్గిరి,02 జూన్ (క్రాంతి న్యూస్ ): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన చీఫ్ విప్, టీజీఎల్సి డా,, పట్నం మహేందర్ రెడ్డి, వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ( టిజిఎల్సి) డాక్టర్,, పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి చీఫ్ విప్ డా,, పట్నం మహేందర్ రెడ్డి పోలీసు గౌవర వందనాన్ని స్వీక రించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ జిల్లా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి ప్దగతిని సందేశం ద్వారా వివరించారు.జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్నొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, వారికి నమ్మకం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని తీసురావటం జరిగిందని, రైతులకు భూ భారతి చట్టం పై అవగహన కల్పించుటకు 3వ తేది నుండి 20 వ తేది వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిందని, ఎంపికైన లబ్దిదారులకు అర్హత మేరకు రూణాలు అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని పెట్టిందన్నారు. రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారని. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్తోకలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన 4 గురి కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకే తో సన్మానించారు. అలాగే మైనార్టీ శాఖ నుండి 5 మంది లబ్దిదారులకు కుట్టుమిషన్లు చీఫ్ విప్ పంపిణీ చేశారు. తదుపరి వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రవేతలు ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను 5 మంది రైతులకు చీఫ్ విప్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా నుంచి కేంద్ర, రాష్ట్రస్థాయిలో ఎంపికై ఉత్తమ ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు. 2024-2025 సంవత్సరంలో 10 వ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యదిక మార్కులు సాధించి, జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ తో కలిసి చీఫ్ విప్ అందించి, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులు స్మారక చిహ్నాము వద్ద పూల మాలలు వేసి, చీఫ్ విప్, టీజీఎల్సీ డా,,పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆలపించిన తెలంగాణ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకలలో డిఆర్ ఓ హరిఫియ, కిసర ఆర్డీ ఓ, ఉపేందర్ రెడ్డి, ఇంచార్జీ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ ఎల్. రామోహన్, వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రకళ, డిఇఓ



ఐ. విజయకుమారి, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్లోన్నారు.

# జవహర్ నగర్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జవహర్ నగర్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాజీ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ జోహార్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ జై తెలంగాణ జై జై తెలంగాణ జై కేసీఆర్ అని నీదనాధాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు మేకల అభిరామ్,ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య క్రాంతి

epaper.krtvnews.com

## బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి తాగితే ఏమౌతుందో తెలుసా..?

హెల్త్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): బ్లాక్ కాఫీలో ఉండే కెఫిన్, నిమ్మరసంలో ఉన్న విటమిన్ సి రెండూ కలిసి శరీరంలో కొవ్వు కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఇది బరువు తగ్గడంలో సహాయకారి అవుతుంది. శరీరం వేగంగా పని చేస్తే కేలరీలు త్వరగా ఖర్చయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది.



కాఫీకి ఆస్ట్రిజెంట్ అనే లక్షణం ఉంటుంది. ఇది జీర్ణక్రియను సక్రియం చేయడంలో సహాయపడుతుంది. నిమ్మరసం కడుపులో పుల్లని రుచి కలిగి ఉండి, మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తట్టుకోవడంలో సహకరిస్తుంది. కాబట్టి బ్లాక్ కాఫీతో నిమ్మరసం తాగితే కడుపు శుభ్రంగా, నిదానంగా ఉంటుంది.

ప్రతి ఉదయం బ్లాక్ కాఫీకి నిమ్మరసం కలిపి తాగడం వల్ల శరీరం చురుకుగా మారుతుంది. ఇది మనోస్థితిని మెరుగుపరచడమే కాకుండా.. ఆలోచనలు కూడా తేలికగా ఉంటాయి. అలసట, నిరాశ వంటి భావాలు తగ్గిపోతాయి. అందువల్ల రోజంతా ఉత్సాహంగా ఉండటానికి ఇది ఉపయోగపడుతుంది.

నిమ్మరసంలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అవి చర్మంలోని దూషిత పదార్థాలను తొలగించి చర్మాన్ని సున్నితంగా, ప్రకాశవంతంగా చేస్తాయి. బ్లాక్ కాఫీ కూడా శుభ్రపరిచే లక్షణం కలిగి ఉండటంతో చర్మం బాగుంటుంది. కాఫీతో నిమ్మరసం కలిసి చర్మానికి ఆరోగ్యం ఇస్తాయి.

నిమ్మరసంలోని విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కాఫీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఇన్ఫెక్షన్లు తట్టుకునే శక్తిని కలిగిస్తాయి. ఈ రెండు కలిపితే మీరు జ్వరాలు, జలుబులు వంటి వ్యాధులు ఎదుర్కోవడంలో బలం పొందగలుగుతారు.

కొన్ని సందర్భాలలో నిమ్మరసం కలిపిన బ్లాక్ కాఫీ తాగడం వల్ల మైగ్రేన్ వేదనకు ఉపశమనం లభిస్తుంది. తలనొప్పులు తక్కువగా వచ్చేవిధంగా ఇది సహాయం చేస్తుంది.

వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీకి నిమ్మరసం కలిపి తాగితే శక్తి ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల మీరు ఎక్కువ సమయం చురుకుగా ఉండవచ్చు. శరీరం ఎక్కువ కేలరీలను దహనం చేయడంలో సహాయపడుతుంది. అందువల్ల బరువు తగ్గడంలో ఇది మంచి తోడ్పాటు అవుతుంది.

ఇలా బ్లాక్ కాఫీతో నిమ్మరసం కలిపి తాగడం శరీరానికి చాలా ప్రయోజనాలను ఇస్తుంది. బరువు తగ్గడమే కాకుండా జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెరగడానికి ఇది సహాయపడుతుంది. కానీ అధికంగా కాకుండా.. మితంగా తాగడం మంచిది.

## మొక్కజొన్న పీచును పడేయకండి..

హెల్త్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): మొక్క జొన్నలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఒకప్పుడు ఇవి కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి సీజన్‌లోనూ అందుబాటులో ఉంటున్నాయి. మొక్కజొన్నలను చాలా మంది ఉడకబెట్టి లేదా కాల్చి తింటారు. ఎలా తిన్నా కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలను ఒలిచిన తరువాత కంకులను పడేస్తారు. కానీ వాటికి ఉండే పీచు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.



అమెరికా, చైనా సంప్రదాయ వైద్య విధానంలో మొక్కజొన్న పీచును కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలతోపాటు ఔషధ విలువలు కూడా ఉంటాయి. మొక్క జొన్న పీచు వల్ల మనకు కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆర్థరైటిస్ నొప్పులకు..**

మొక్కజొన్న పీచులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, స్టెరాల్స్, సాపోనిన్స్, అల్లన్‌టోయిన్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మొక్క జొన్న పీచులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పీచులో ఉండే మెగ్నీషియం వాపులను, నొప్పులను తగ్గిస్తుంది. అందువల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

**డయాబెటిస్ తగ్గేందుకు..**

మొక్కజొన్న పీచు వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. క్లోమ గ్రంథిలో డ్యామేజ్ అయిన బీటా కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం తరచూ మొక్కజొన్న పీచును తీసుకోవడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తేల్చారు. అయితే పీచును నేరుగా తినలేరు కనుక దీన్ని నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. ఈ పీచు సహజసిద్ధమైన డైయురెటిక్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలో అదనంగా ఉన్న ద్రవాలను బయటకు పంపుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పీచు ఎంతో మేలు చేస్తుంది.

**మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు..**

మొక్కజొన్న పీచు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గిస్తుంది. మూత్రాశయం, జననావయవాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ చేరకుండా చూస్తుంది. మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉన్నవారు మొక్క జొన్న పీచు వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ కషాయం ఎంతగానో పనిచేస్తుంది. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు ఈ పీచును ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా మొక్కజొన్న పీచుతో అనేక లాభాలను పొందవచ్చు.

## గుండె జబ్బులకు కారణమయ్యే చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకునేదెలా?

హెల్త్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): గుండెను గుల్లచేసే వాటిలో చెడు కొలెస్ట్రాల్ ఒకటి. అలాగే అధిక రక్తపోటు, సరైన వ్యాయామం, క్రమబద్ధమైన ఆహారం తీసుకోకకపోవడం కూడా గుండె సమస్యలకు కారణమవుతాయి. గుండె అనారోగ్యానికి కారణమయ్యే చెడు కొలెస్ట్రాల్ పెరిగితే దానిని ఎలా తగ్గించుకోవాలో తెలుసుకుందాము.



చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే ఫాస్ట్ ఫుడ్స్, ఇతర మాంసాహారాన్ని తినడం మానేయాలి.రోజూ ఆపిల్, సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ కూడా తొలగిపోతుంది.పెరుగు తీసుకోవాలి, ఐతే పెరుగును తక్కువ మోతాదులో తినాలి.మొలకలు రక్తంలో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి కాబట్టి వాటిని తినడం ప్రారంభించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం లేదా యోగా చేయాలి, సైక్లింగ్ లేదా నడక కూడా చేయవచ్చు.కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో వెల్లుల్లి కూడా ఉపయోగపడుతుంది.ఏదైనా పండు, కూరగాయలు మొదలైన వాటిలో రాక్ సాల్ట్ మిక్స్ చేసి తినాలి.కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే మెంతి నీరు కూడా తీసుకోవచ్చు.ఉదయం ఉసిరికాయ లేదా కలబంద రసం త్రాగవచ్చు.

## కరక్కాయ దేనికి ఉపయోగిస్తారు

హెల్త్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): రక్కాయ. ఇది ఆరోగ్యానికి చేసే మేలు అంతాఇంతా కాదు. కరక్కాయతో పలు అనారోగ్య సమస్యలను ఇట్టే వదిలించుకోవచ్చు. వాంతులవుతున్నప్పుడు కరక్కాయపొడిని మంచినీళ్లలో వేసుకుని తాగితే వాంతులు తగ్గుతాయి.మలబద్దకంతో బాధపడేవారు కరక్కాయను వాడితే విరోచనం సాఫీగా అవుతుంది. ఇది వాతాన్ని హరిస్తుంది. తలనొప్పితో బాధపడేవారు కరక్కాయను అరగదీసి ఆ గంధాన్ని నుదుటన పట్టిస్తే తలనొప్పి, కళ్లమంటలు తగ్గుతాయి.కరక్కాయ పొడిలో మెత్తని ఉప్పుచేర్చి పండ్లు తోముకొనిన చిగుళ్లు దృఢమై పంటివ్యాధులు రావు.కరక్కాయలో చలువ చేసే గుణం ఉంది. ఇది పైత్యాన్ని హరిస్తుంది.దగ్గుతో బాధ పడేవారు కరక్కాయ బుగ్గన ఉంచుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది.కరక్కాయ ముక్కలను నీళ్లలో నానబెట్టి, ఆ నీటిని తాగితే గుండెకు బలం చేకూరుతుంది.



# ఓటమి బాధలో ఉన్న హార్దిక్ పాండ్యాకు భారీ షాకిచ్చిన బీసీసీఐ

స్పోర్ట్స్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2025లో భాగంగా జూన్ 1న జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా ముంబై ఇంటికి, పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు చేరాయి. జూన్ 3న జరుగనున్న ఫైనల్లో పంజాబ్.. ఆర్సీబీతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కూడా అహ్మదాబాద్ వేదికగా జరుగనుంది.



కాగా, ఓటమి బాధలో ఉన్న ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు బీసీసీఐ భారీ షాకిచ్చింది. ఈ సీజన్‌లో మూడోసారి స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేసినందుకు గానూ రూ. 30 లక్షల జరిమానా విధించింది. ముంబై ఇండియన్స్‌లోని సభ్యులందరికీ కూడా 50 శాతం (రూ. 12 లక్షలు) మ్యాచ్ ఫీజ్ జరిమానాగా పడింది.

ఈ సీజన్‌లో రూల్స్ మారడంతో హార్దిక్ సస్పెన్షన్ ను?ంచి తప్పించుకున్నాడు. ఈ సీజన్‌కు ముందు వరకు ఓ సీజన్‌లో మూడు మ్యాచ్‌ల్లో స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేస్తే ఓ మ్యాచ్ సస్పెన్షన్ విధించేవారు.

ఇదే మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు కూడా జరిమానా పడింది. ఈ సీజన్‌లో రెండోసారి స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేయడంతో రూ.24 లక్షల ఫైన్ విధించారు. పంజాబ్ జట్టు సభ్యులకు ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం (ఇందులో ఏది తక్కువైతే అది జరిమానా విధిస్తారు) కోత విధించారు.

ఇదిలా ఉంటే, నిన్నటి మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (26 బంతుల్లో 44బీ 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), తిలక్ వర్మ (29 బంతుల్లో 44బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), నమన్ ధీర్ (18 బంతుల్లో 37బీ 7 ఫోర్లు) దంచేశారు.

అజ్మ తుల్లా ఒమర్జాయ్ 2 వికెట్లు తీశాడు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన పంజాబ్ 19 ఓవర్లలో 5 వికెట్లకు 207 పరుగులు చేసి గెలిచింది. నాయకుడు శ్రేయస్ అయ్యర్ (41 బంతుల్లో 87 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 8 సిక్స్‌లు) జట్టు గెలిచేదాకా నడిపించాడు. నేహల్ వధేరా (29 బంతుల్లో 48బీ 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు.

# వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన మ్యాక్స్‌వెల్

స్పోర్ట్స్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): ఆస్ట్రేలియన్ స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ అంతర్జాతీయ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. గత కొన్నేళ్లుగా మ్యాక్స్‌వెల్ తరచూ గాయాలపాలవుతున్నాడు. 2027లో వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో యువకులకు అవకాశం ఇవ్వడం కోసం తాను తప్పుకుంటున్నట్లు మ్యాక్స్‌వెల్ తెలిపాడు. ఇక తన దృష్టి టీ20 ఫార్మాట్ మీద నిలపనున్నట్లు వెల్లడించాడు. 2026లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నట్లు వివరించాడు.



'నేను సెలక్టర్లతో మాట్లాడాను. 2027 వన్డే వరల్డ్ కప్ ఆడతాననుకోవట్లేదని వారికి వివరించా. నా స్థానంలో వేరొకరికి అవకాశం ఇవ్వడానికి ఇదే సరైన సందర్భం అని చెప్పా. అప్పుడే వారికి నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను తప్పుకోబోనని గతంలో చెప్పాను. కానీ నా స్వార్థం కోసం కేవలం ఒకటి, రెండు సిరీస్‌లు మాత్రమే ఆడలేను. రానున్న వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకుంటున్నా' అని మ్యాక్స్‌వెల్ వివరించాడు.

36 ఏళ్ల ఈ ఆసీస్ ఆటగాడు ఇప్పటివరకు 149 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. 33.81 యావరేజ్, 126.70 స్ట్రైక్‌రేట్‌తో 3,990 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలున్నాయి. మ్యాక్స్‌వెల్‌కు వన్డేల్లో అత్యధిక స్కోరు 201 నాటౌట్. 2023లో అఫ్గనిస్థాన్ మీద ఈ ఘనత సాధించాడు. అలాగే అతడు బౌలింగ్‌లోనూ ఆఫ్‌స్పిన్‌తో 77 వికెట్లు తీసుకున్నాడు. మొత్తంగా 91 క్యాచ్‌లు ఒడిసిపట్టాడు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన హెన్రిచ్ క్లాసెన్


స్పోర్ట్స్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): సౌతాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ .. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దక్షిణాఫ్రికా జట్టుకు వికెట్ కీపర్, బ్యాటర్‌గా అతను ఆడాడు. అయితే ఇటీవల ఏప్రిల్‌లో దక్షిణాఫ్రికా క్రికెట్.. అతన్ని సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తప్పించింది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి దూరం కావాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. 2024 జనవరిలో అతను టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. దక్షిణాఫ్రికా తరపున నాలుగు టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20 మ్యాచ్‌లు అతను ఆడాడు.



అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించానని, ఇది తనకు విషాదకర దినమని క్లాసెన తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. ఈ నిర్ణయం తీసుకునేందుకు తనకు చాలా సమయం పట్టిందన్నాడు. తన కుటుంబం గురించి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నాడు. టీ20 క్రికెట్‌లో క్లాసెన్ విధ్వంసకర బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే టీ20 కెరీర్‌ను పొడిగించాలని అతను నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌లో అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడాడు. ఇక మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో సియాటెల్ ఆర్కాస్ తరపునఆడేందుకు అతను కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. ద హండ్రెడ్ టోర్నీలో అతను మాంచెస్టర్ ఒరిజినల్స్ తరపున ఆడనున్నాడు.

# ఐపీఎల్ 2025 ఫైనల్‌కు వర్షం ముప్పు! మళ్లీ ఆ సీన్ రిపీట్ అవుతుందా?

స్పోర్ట్స్ న్యూస్,02 జూన్ (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్ ముగింపు దశకు వచ్చేసింది. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు టైటిల్స్ గెలవలేదు. కాబట్టి.. ఈ సారి కొత్త ఛాంపియన్‌ను చూడబోతున్నాం. ఇదిలా ఉంటే.. ఈ కీలక మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశముందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. " మంగళవారం ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉంది. అహ్మదాబాద్, సమీప ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్సుంది. ఉష్ణోగ్రత దాదాపు 37 డిగ్రీలు ఉండొచ్చు' అని అహ్మదాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ అరుణ్‌కుమార్ దాసనే పేర్కొన్నారు.



రిజర్వ్ డే ఉందా? : వాస్తవానికి ఈ సారి ఫైనల్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహించాల్సింది. అయితే, వర్షాకాలం ప్రారంభమవడంతో కోల్‌కతాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చారు. అయితే, ఇక్కడ కూడా వరుణుడి గండం తప్పట్లేదు. పంజాబ్, ముంబయి మధ్య క్వాలిఫయర్-2 వర్షం కారణంగా దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే, ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ మంగళవారం భారీ వర్షం కురిసి ఆట సాధ్యం కాకపోతే మరుసటి రోజు (జూన్ 4న) మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోతే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.

అప్పుడు అహ్మదాబాద్‌లోనే : 2023 సీజన్ ఫైనల్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యమిచ్చింది. అప్పుడు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్ ఆడాయి. ఈ మ్యాచ్‌కు వరుణుడు తీవ్ర ఆటంకం కలిగించాడు. షెడ్యూల్ ప్రకారం మే 28న మ్యాచ్ జరగాల్సింది. కానీ, భారీ వర్షం కురవడంతో ఒక్క బంతి పడకుండా ఆటను రద్దు చేశారు. దీంతో మ్యాచ్ రిజర్వ్ డేకు వెళ్లింది. అప్పుడు కూడా పలుమార్లు ఆటకు వర్షం అంతరాయం కలిగించింది. తొలుత గుజరాత్ 214/4 స్కోరు చేసింది. తర్వాత భారీ వర్షం కురవడం వల్ల చెన్నై ఇన్నింగ్స్‌ను 15 ఓవర్లకు కుదించారు. డక్‌వర్త్ లూయిస్ 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో టార్గెట్‌ని సీఎస్కే 5 వికెట్లు కోల్పోయి చివరి బంతికి ఛేదించి ఐదోసారి ఛాంపియన్‌గా అవతరించింది. అయితే, ఈ సారి వరుణుడు కరుణించాలని, మ్యాచ్ రిజర్వ్ డే వరకు వెళ్లొద్దని అభిమానులు కోరుకుంటున్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సోనూ సూద్

ప్రముఖ నటుడు సోనూ సూద్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున కుటంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. తాను మొదటిసారిగా 25 ఏండ్ల క్రితం శ్రీవారిని దర్శించుకున్నానన్నారు. మళ్లీ ఇప్పుడు కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చానన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రపంచ శ్రేయస్సు కోసం స్వామివారి ప్రార్థించానని చెప్పారు. నంది పేరుతో కొత్త సినిమాను ప్రారంభిస్తున్నామని, అందులో తాను నటిండటంతోపాటు దర్శకత్వం కూడా చేస్తున్నాని వెల్లడించారు.



# హీరోయిన్లు అవకాశాలకు తగ్గట్లు మారాలి..!

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు బెంగాళీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటును విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.



# ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేయండి : ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్

'కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ . ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర' . ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు.

"నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటున్నారు. మీరెంత నెగెటివి ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారు" అని ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు.



ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. "ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదు" అని తెలిపారు.

ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ధనుష్ దర్శకత్వంలో నటించాలనుందని నాగార్జున అన్నారు. అతను గొప్ప నటుడని ప్రశంసించారు. ఇంత గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉందని రష్మిక తెలిపారు. ఈ కథ తనకెంతో నచ్చిందన్నారు.



# రాజేంద్ర ప్రసాద్ ఉద్దేశపూర్వకంగా అనలేదు: అలీ

తనపై రాజేంద్ర ప్రసాద్ ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని అలీ అభిప్రాయపడ్డారు. ఆయన మాట తూలిందని పేర్కొన్నారు. సంబంధిత వీడియోలను ప్రోత్సహించొద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో అలీపై రాజేంద్ర ప్రసాద్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వ్యవహారంపై అలీ స్పందించారు. "రాజేంద్ర ప్రసాద్ మంచి ఆర్టిస్ట్. ఆయన తన కుమార్తెను కోల్పోయిన విషయం మనకు తెలుసు. పుట్టెడు దుఃఖంలో ఉన్నారు" అని అన్నారు.దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలో ఆయన సినిమాల్లో నటించిన నటీనటులు పాల్గొన్నారు. అలీ, ఓ నటిపై రాజేంద్ర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తన కామెంట్స్‌పై రాజేంద్ర ప్రసాద్ స్పందించారు. సోమవారం నిర్వహించిన.. తన కొత్త సినిమా 'షష్టిపూర్తి' సక్సెస్ మీట్‌లో మాట్లాడారు. తన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని, తానెప్పుడూ ఇతరులతో సరదాగా ఉంటానని అన్నారు.



# మరో హారర్ చిత్రంలో నుస్రత్?

'సింగమ్', 'సూర్యవంశీ' లాంటి యాక్షన్ చిత్రాలతో మెప్పించిన బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి. ఇప్పుడాయన రూటు మార్చి ఓ హారర్ సినిమాతో ప్రేక్షకులను భయపెట్టడానికి సన్నద్ధమవుతున్నారు. రోహిత్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నాయిక నుస్రత్ భరుచా ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "ప్రస్తుతం సినీప్రియులు ఎక్కువగా హారర్ సినిమాలపై ఆసక్తి చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నుస్రత్‌తో ఓ హారర్ ప్రాజెక్టును సిద్ధం చేశారు రోహిత్ శెట్టి. దీనికి ఇ నివాస్ దర్శకత్వం వహించనున్నారు. ఈ ఏడాది ఆఖర్లో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అతీంద్రియ శక్తులతో పోరాడుతూ ఓ స్త్రీ చుట్టూ తిరుగుతుంది. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ఛోరి 2'తో ప్రేక్షకుల్ని పలకరించింది నుస్రత్.

Printed, Published and owned by --------------------, Printed at --------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com